న్యూరిడ్జ్‌లో వార్షికోత్సవ వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 22 : ఖమ్మం నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాల 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. డీఈవో సోమశేఖరశర్మ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. స్కూల్ క్రమశిక్షణకు, విద్యా విలువలకు మారుపేరుగా ఉందని, యాజమాన్యం పిల్లల పట్ల చక్కటి శ్రద్ధ కనబరుస్తున్నారని కొనియాడారు. పాఠశాల అత్యుత్తమ బోధనను అందరికీ అందుబాటులో ఉండేలా విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కాపూరి పద్మావతి అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ భారతిచంద్రయ్య, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కాపూరి రాజశేఖర్, డాక్టర్ మానస, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా 'విన్‌ఫీల్డ్ స్కూల్' వార్షికోత్సవం

విన్‌ఫీల్డ్ స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న అతిథులు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 22 : ఖమ్మం నగరానికి చెందిన విన్‌ఫీల్డ్ స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం మధురానగర్ లోని సీబీఎస్ఈ స్కూల్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ఖమ్మం నగర కార్పొరేటర్లు మిక్కిలినేని మంజులన రేంద్ర, చావా నారాయణరావు, కూరాకుల వలరాజు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన విద్యతో పాటు నైతిక విలువలు బోధించే విన్‌ఫీల్డ్ స్కూల్‌లో చదువుతున్నందుకు గర్వపడాలని విద్యార్థులకు సూచించారు. సువిశాల ప్రాంగణంలో స్కూల్‌ను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముందుగా డైరెక్టర్ గద్దె పుల్లరావు పాఠశాల నివేదికను చదివి వినిపించారు. డైరెక్టర్లు మన్నె కిశోర్‌కుమార్, పోరవరపు శ్రీకాంత్‌లు ఐఐటీ, మెడికల్ నందు అత్యుత్తమ ప్రతిభ చాటిన పూర్వ విద్యార్థులను సన్మానించారు.

మెగా హెల్త్‌క్యాంపు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 22: సత్తుపల్లి నియోజకవర్గం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్, వాసన్ ఐ కేర్ ఖమ్మం వారి సహకారంతో శనివారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సుమారు 200 మంది ఫొటోగ్రాఫర్లు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, ట్రెజరర్ తిరుపతిరావు, ఫొటోగ్రాఫర్లు తిరుమలరావు, బంజర సతీష్, హరినాథ్, సుమాంజలి, రాము, హరీష్, మురళీ, రాంబాబు, నరేష్, పరిమి వెంకటేశ్వరరావు, వేముల నరసింహారావు, బాబి, భాస్కర్‌రెడ్డి, యశ్వంత్, నరసింహారావు, రాఘవాచార్యులు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

అదనపు జడ్జి ఉమాదేవి

మాట్లాడుతున్న జడ్జి ఉమాదేవి

ఖమ్మం లీగల్, ఫిబ్రవరి 22 : ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎఎల్) ఆధ్వర్యంలో శనివారం న్యాయవాదుల శిక్షణ తరగతులు జరిగాయి. కార్యక్రమంలో ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె.ఉమాదేవి మాట్లాడుతూ న్యాయవాదులు ఎల్లప్పుడూ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచుకోవాలని, సైన్స్ టెక్నాలజీని అందిపుచ్చుకొని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది బెక్కం భగత్‌సేన విశ్లేషణ ద్వారా బోధించారు. న్యాయమూర్తులు అపర్ణ, అర్చనకుమారి, డి.రాంప్రసాద్, శీనయ్య, కల్పన, శివరంజని, న్యాయవాదులు పి.మాధవరావు, పట్టాబి, జనార్దన్, ఐఎఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి శేషగిరిరావు, నస్రీన్, మహిళ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

మాజీ మంత్రి జలగం ప్రసాద్


మాట్లాడుతున్న మాజీ మంత్రి జలగం ప్రసాద్

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 22: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని మాజీ మంత్రి జలగం ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని గంగారంలో మాజీ సర్పంచ్ రాచమల్ల కృష్ణమూర్తి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి పాటుపడిన మాజీ ముఖ్యమంత్రి వెంగళరావు చేసే పనులు తప్ప రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులు ఏ నాయకుడు చేయలేదని, ఈ జిల్లాకు నాగార్జునసాగర్ నీళ్లు రావడంలో ముఖ్యభూమిక వహించిన వెంగళరావు జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు నిర్మించి జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగ వకాశాలు కల్పించారని గుర్తు చేశారు.

రాచమల్ల కుటుంబానికి పరామర్శ

సత్తుపల్లి, ఫిబ్రవరి 22: మండల పరిధిలోని గంగారం గ్రామానికి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్, విశ్రాంత ఉపాధ్యాయుడు రాచమల్ల కృష్ణమూర్తి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జలగం ప్రసాద్ శనివారం వారి ఇంటికి వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'కార్పొరేట్'కు కొమ్ముకాస్తున్న సర్కార్

పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్

నారాయణ పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 22 : రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నారాయణ, శ్రీచైతన్య కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నదని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌లు విమర్శించారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగరంలోని నారాయణ స్కూల్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్తు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనుమతి రాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ఆయా కళాశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్, శ్రీకాంత్, సందీప్, సాధిక్, వెంకటేశ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక చేయూత

వైరాటౌన్, ఫిబ్రవరి 22: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె రాణి క్యాన్సర్‌తో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది. విషయం తెలుసుకున్న వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో రాణితో పాటు చదువుకున్న తన స్నేహితులు ఆమె వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. దుగ్గిరాల ఏలీషా, దుగ్గిరాల జాకోబ్, గుడికి వెంకన్న, కుడిసేటి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, వినయ్, మోర్ శ్రీకాంత్, నవీన్, గాజులు మహేష్, నాగరాజు, చింతపల్లి బుజ్జి, దుగ్గిరాల మహేష్, అర్జున్, హరీష్ పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, ఫిబ్రవరి 22: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బోగ్ బండారా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ.. బంజారాలు ఐక్యతతో ఉండి సేవాలాల్ మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, గుగులోతు లక్ష్మీబాయి, భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

వైరాటౌన్, ఫిబ్రవరి 22: వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

రమ మృతికి సంతాపం

నివాళులు అర్పిస్తున్న రేషన్‌డీలర్లు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 22 : ఖమ్మం నగరానికి చెందిన రేషన్‌డీలర్ జల్లా రవీందర్ సతీమణి రమ శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఖమ్మం నగర రేషన్‌డీలర్ల సంఘం నేతలు రమా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డీలర్ రవీందర్‌ను ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు మోటమర్రి చంద్రశేఖర్, సయ్యద్ రఫీ, గోళ్ల మురళి, రత్నాకరం సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

ఇసుక డంపులు సీజ్

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 22: మండలంలోని హైదర్‌సాయిపేట సమీపంలోని పడమటితండా ఆకేరు పరిసర ప్రాంతంలో శనివారం ఎస్ఐ.కూచుపూడి జగదీష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏడు ఇసుక డంపులను సీజ్ చేశారు. ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ.జగదీష్ తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జెలు

కారేపల్లి, ఫిబ్రవరి 22: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి ఒక రోజు జెలు శిక్ష పడినట్లు కారేపల్లి ఎస్ .రాజారాం తెలిపారు. ఇటీవల కామేపల్లి మండలానికి చెందిన శివకుమార్ మద్యం తాగి వాహనం నడుపుతుండగా కారేపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డాడు. అతడిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఒక రోజు జెలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్సై కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెనుబల్లి, ఫిబ్రవరి 22: కల్లూరు మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి కటుకూరి తిరుపమ్మ ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. ఆమె దశదినకర్మకు అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు కలిసి రూ.10 వేలు కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. టీ.వీ.ఆర్.నరసింహారావు, బీరవల్లి కృష్ణ, సాతునూరి శ్రీనివాసరావు, కటుకూరి వెంకటేశ్వర్లు, బీరవల్లి వెంకటనారాయణ, వాడవల్లి లాలు, దామాల వెంకటేశ్వర్లు, బీరవల్లి మోహన్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

వేంసూరు, ఫిబ్రవరి 22: వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో రాజారాం, తహసీల్దార్ బాబ్జిప్రసాద్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సముదాయాల వద్ద శనివారం వేంసూరు పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కల్పన, శాస్త్రీ, శ్రీనివాస్, షేక్ షబ్బీర్‌ఖాన్, కంచర్ల లక్ష్మీనారాయణ, కాటూరి మణి, జయకుమారి, వహీద, పూరేటి సీత, పర్సా అరుణ, ఆపరేటర్లు చెన్నారావు, నరసింహారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కమ్యునిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 22: పట్టణంలోని కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్‌టీయూసీ బృందం సత్తుపల్లి పీవీఎన్‌కాలనీ సమస్యలను శనివారం ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్తుపల్లిలో సింగరేణి ప్రారంభమై 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కమ్యునిటీహాల్ నిర్మించాలని, వాకింగ్ ట్రాక్, కాలనీ కార్మికవాడలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. చెన్నకేశవరావు, గౌస్, తీగల క్రాంతికుమార్, సీతారామరాజు, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, సురేష్, ఐ.వీ.రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22: మండలంలోని మీనవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో మురళీమోహన్‌రావు అధ్యక్షతన కాంప్లెక్స్ పరిధిలో పని చేసి బదిలీ అయిన, ప్రమోషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులను శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభాకర్, రామన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం జయరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అధ్యయనంతో ప్రపంచ పరిణామాల అంచనా'

కారేపల్లి, ఫిబ్రవరి 22: అధ్యయనంతో సమాజంలో జరుగుతున్న పరిణామాలను అంచనా వేయగలవచ్చని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని మాధారంలో రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభల్లో చర్చించే రాజకీయ సమీక్ష నివేదికపై చర్చించారు. కే.నరేంద్ర, తుమ్మోజు రామ్మూర్తి, గుర్రం వెంకన్న, పాపినేని నాగేశ్వరరావు, ఎర్రబెల్లి సతీష్ , భాగం వెంకటప్పారావు, పొట్లకాయల రమేష్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నాయకుల ప్రచారం

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22: పీఆర్‌టీయూ ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలో నాయకులు ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీ.మదన్మోహన్‌రెడ్డి, ఎం.బాబురావు, జే.గురునాథరెడ్డి, వీ.నాగరాజు, బాలకృష్ణ, సీతాకుమారి, టీ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేవీపీఎస్ పాలేరు డివిజన్ సదస్సు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 22: పాలేరు డివిజన్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) సదస్సు ఆదివారం మండలంలో జరుగనున్నది. ఈ సదస్సుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మండలంలోని రాంలీల ఫంక్షన్‌హాల్, బైపాస్ రోడ్డులో జరుగుతున్న స్వాగత తోరణాల ఏర్పాట్లను కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, సీపీఎం జిల్లా నాయకుడు బండి రమేష్ పర్యవేక్షించారు. దళితులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

నాలుగు రోజుల వ్యవధిలో అత్తాకోడళ్లు మృతి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 22: మండలంలోని పాలిశెట్టిగూడెం పంచాయతీలోని మద్దివారిగూడెంలో నాలుగు రోజుల వ్యవధిలో అత్తాకోడలు మృతిచెందారు. ఈ నెల19వ తేదీన అత్త చిక్కుల వెంకటమ్మ(60) క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నాలుగు రోజుల తరువాత శనివారం తన పెద్ద కుమారుడి భార్య(కోడలు) చిక్కుళ్ల కృష్ణవేణి(40) మృతిచెందింది. ఈమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరిద్దరు క్యాన్సర్‌తో నాలుగు రోజుల వ్యవధిలోనే మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, రాములు కృష్ణవేని మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

ఏఐసీఎస్ క్రికెట్‌కు తిలక్ ఎంపిక

కారేపల్లి, ఫిబ్రవరి 22: ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీమ్‌కు మండలంలోని సూర్యతండాకు చెందిన పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిశోర్ ఎంపిక య్యారు. ఇటీవల ఉద్యోగుల సంఘం క్రికెట్లో తిలక్ కిశోర్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనభరిచారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ సంఘం ఢిల్లీలో జరుగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీమ్‌కు అతడిని ఎంపిక చేశారు. మార్చి 14 నుంచి 26 వరకు ఢిల్లీలో జరగబోయే పోటీల్లో తిలక్ కిశోర్ పాల్గొననున్నారు. జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల సహచర ఉద్యోగులు, ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు గురుకులాల్లో ప్రవేశాలకు పరీక్ష

రఘునాథపాలెం, ఫిబ్రవరి 22 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5, 6, 7, 8, 9వ తరగతుల్లో సీట్ల భర్తీకి గానూ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు గిరిజన ప్రతిభా పాఠశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండల కేంద్రం రఘునాథపాలెంలోని కేసీఆర్ కాలనీకి ఎదురుగా ఉన్న ఓల్డ్ గాయత్రీ కళాశాల భవనంలో నిర్వహించే పరీక్షకు సకాలంలో చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22: 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రభుత్వం నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 23న 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ప్రభుత్వం నిర్వహించనున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ మండలంలో పరీక్షలు కొనసాగునున్నట్లు పేర్కొన్నారు.

ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు


మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

పెనుబల్లి, ఫిబ్రవరి 22: మండలంలోని రామచంద్రాపుబంజర గ్రామంలో ఎల్‌హెచ్‌పీఎస్ పెనుబల్లి మండల అధ్యక్షుడు గుగులోతు పండునాయక్ ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణనాయక్, జిల్లా అధ్యక్షుడు ధర్మసోతు దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. పెనుబల్లి మండలం ఏజెన్సీ పరిధిలో ఇక్కడ అధికారులు ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాణోతు నందు, కేలోతు కృష్ణానాయక్, నాగరాజునాయక్, భద్రునాయక్, గణేష్‌నాయక్, ఐశ్వర్యభాయి, బాబునాయక్, రామునాయక్ పాల్గొన్నారు.

కేటీపీఎస్, కిన్నెరసానిని సందర్శించిన విద్యార్థులు

మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

మధిర, ఫిబ్రవరి 22: పీఎం శ్రీఎక్స్ప్లోజర్ విజిట్లో భాగంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి హైస్కూల్ విద్యార్థులు శనివారం కేటీపీఎస్ పాల్వంచ, కిన్నెరసాని ప్రాజెక్టులను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట నరసింహారావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వెళ్లారు. కేటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ మందడపు శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో విద్యుత్ ఉత్పాదనకు సంబంధించిన అన్ని విషయాలను విద్యార్థులకు వివరించారు.

మాజీ ఎంపీపీకి పరామర్శ

పరామర్శిస్తున్న నాయకులు

ముదిగొండ, ఫిబ్రవరి 22: ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి (62) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న నాయకులు మండల పరిధిలోని మేడేపల్లిలోని హరిప్రసాద్ నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, నాయకులు బెల్లం వేణు, బంక మల్లయ్య, వీరస్వామి, ధర్మారావు, భిక్షం, పోట్ల ప్రసాద్ వీరితో పాటు పలు పార్టీల నాయకులు, అధికారులు ఉన్నారు.

నేడు ఉద్యమకారుల సమావేశం

కూసుమంచి, ఫిబ్రవరి 22: కూసుమంచిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు ఉదయం 10 గంటలకు తొలి,మలి ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని జెఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య శనివారం తెలిపారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులతోపాటు రాష్ట్ర నాయకులు ఇందులో పాల్గొంటారని. రాష్ట్రం వచ్చాక ఉద్యమకారుల పరస్థితులు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చిన హామీలు వంటి వాటిపై చర్చిస్తారని పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బోడ శివకుమార్**, S/o : **చిన్నా (లేటు)**, **వయస్సు :** 27 సం॥లు, **వృత్తి :** ప్రైవేటు ఉద్యోగము, **నివాసం :** ఇ.నెం. 2-26, వి.వెంకటాయపాలెం గ్రామము, రఘునాథపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్, రఘునాథపాలెం మండల పరిషత్, వి.వెంకటాయపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో వి.వెంకటాయపాలెం గ్రామ రెవిన్యూకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణము చ॥గ॥ 93-33లు, ఇందుకు సరియగు చ॥మీ॥ 78-39లు, అందు గల అసెస్మెంట్ నెం. 262తో ఇ.నెం. 2-46గా గల గృహము యొక్క గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 163-10లు గ్రౌండ్ ఫ్లోర్ గృహము మరియు టాయిలెట్‌తో సహా ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 198-22లు మరియు ఫస్ట్